ప్రశ్న: హిందూత్వములో కాలముయొక్క భావన ఏమిటి?

జవాబు: ఏ నమ్మిక విధానములోనైననూ " కాలముయొక్క భావన" లో రెండు వివిధమైన మరియు విడదీయలేని భాగములున్నవి. మొదటిది " కాలము " మరియు రెండవది " చరిత్ర ". భేదము అవగాహనకు క్లిష్టమైనది, కాని చాల ముఖ్యమైనది. మనము " కాలముయొక్క భావన "ను ప్రదర్శనగా ఆలోచించినట్లైతే, " కాలము " ప్రదర్శనయొక్క మార్గము మరియు " చరిత్ర " ఆ మార్గములో ప్రజలు నడిచే విధానము. ఇంకొక రీతిగా చెప్పవలెనంటె, " కాలము " ఒక సంగ్రహమైన నమూన, మరియు " చరిత్ర " సంఘటనలను తెలియజేయునది. బహుశ కొన్ని ఉదాహరణలు దీనిని స్పష్టముచేయుటకు సహాయపడును.

పాశ్చాత్య దేశములో, ఆధిపత్యములోనున్న " కాలము " యొక్క జ్ఞానము దశలుగా అభివృద్ధిచెందుతుంది. అంటే, కాలము ఒకదాని తరువాత ఒకటి వస్తుంది, - ఒక సంఘటన ఇంకొక సంఘటనను అనుసరిస్తుంది- మరియు అభివృద్ధి చెందుతుంది. ప్రదర్శనా మార్గము తిన్నని గీతవలెనున్నది. అయిననూ, " చరిత్ర "కు వివిధమైన పాశ్చాత్య సిద్ధాంతములు కలవు. ఉదాహరణకు, ఆచారరీతిగా, చరిత్రయొక్క దైవ సంబంధమైన సిద్ధాంతములు ఒక నిర్దిష్టమైన ఆరంభమును కలిగి సాధారణంగా ఒక ముగింపును కలిగియుండును. మరొకవైపు కొందరు నాస్తికులు మరి ఎక్కువ స్వచ్ఛమైన రేఖాగణిత గీతయందు నమ్మిక యుంచెదరు - ఆరంభము మరియు అంతము లేదు. ఒక గొప్ప అధికారి నాయకత్వము వహించి, ఒక ఊరేగింపు ఎప్పుడు ఆరంభించి ఎప్పుడు ముగించవలెనో అని చెప్పే ఒక దైవ సంబంధమైన ప్రదర్శన అని చెప్పవచ్చును. ఒక రేఖాగణిత ప్రదర్శన ఎప్పుడుమూ ముందుకు నడిచే మరియు ఎప్పుడునూ ఉండే పరిసరాలలో వినిపించుచూ ఉండు బ్యాండులయొక్క వరుస మాత్రమే. ఇక్కడ ఉన్న ప్రశ్నకు ఇదియొక పొడవైన ఉపోద్ఘాతము. కావున హిందూత్వములో కాలముయొక్క భావన ఏమిటి? ప్రదర్శనా మార్గము ఏమిటి మరియు ప్రదర్శన ఏ విధంగా ముందుకు సాగుతుంది?

సాంప్రదాయరీతిగా, సమాజములు తరచుగా కాలము మరియు చరిత్రను ఒక

క్రమములో జరుగు(చక్రము వలె) - ఇంకొక రీతిగా చెప్పవలెనంటె, సంఘటనలు ఎ నుండి జెడ్ వరకు జరిగి, మరల మొదటినుండి ఆరంభమగును. ఈ చక్రముయొక్క కొలబద్ద చాల ముఖ్యమైన, ఈ విశ్వము సృష్టించబడి, నాశనము చేయబడి, తిరిగి సృష్టించబడి, వ్యక్తిగతముగా చెప్పవలెనంటె, - ఒక వ్యక్తి జన్మించి, మరణించి తిరిగి జన్మించే క్రమమునుండి విభిన్నముగానుండును. ఈ చక్రముయొక్క అక్షరార్థము కూడ మారును. ఇంకొక రీతిగా చెప్పవలెనంటె, ఒక అవగాహనలో మిస్టర్ మ్యు అనే పేరు కల్గిన వైద్యుడు అక్షరాల మిస్టర్ మ్యు అనే పేరుగల వైద్యునిగా మరొక జన్మనెత్తవచ్చును; కాని, మరొక అవగాహనలో మిస్టర్ మ్యు అనే పేరుగల వైద్యుడు మిస్టర్ పెంగ్ అనే పేరుగల ఉపాధ్యాయునిగా మిస్టర్ మ్యు చరిత్రలో నిర్వహించిన పాత్రనే నిర్వహించేలాగ మరొక జన్మనెత్తవచ్చును. హిందూత్వములోని భావన ఈ ఆలోచనకు విభిన్నమైనది: కాలము చక్రమువలెనున్నది, కాని చరిత్ర, దాని స్వభావములో ఖచ్చితముగా చక్రము వలె లేదు.

ప్రదర్శనా మార్గము కేవలము ఒక పరిధి, ఒక పందెముయొక్క మార్గము, కాని ఆటగాండ్లు మారుదురు మరియు భిన్నత్వానికి లేక అనుకోని నిర్మాణమునకు స్థానమున్నది. కర్మయొక్క నియమములు ఒక నిర్దిష్టమైన స్థాయిలో భవిష్యత్తును సూచించనివాటిని ఆజ్ఞాపించును మరియు అవతారముల అంశములు, వీరులు మరియు గొప్ప కావ్యములు కొంత అభివృద్ధికి అవకాశమును అధికారికంగా కోరుచున్నవి. ఎప్పటివలెనె, చరిత్ర మరియు కాలమునకు సంబంధించిన ఈ ప్రత్యేక సిద్ధాంతములు ఒకదానినుండి మరియొకటి ప్రత్యేకించబడలేదు మరియు ఒకదానినొకటి ప్రతిఫలింపజేయవు. హిందూ చరిత్ర హిందూ కాలమును తెలియజేయు ఒక విధానమేమనగా కాలమును విభిన్న పరిమాణముగల, అభివృద్ధిచెందే ఒక నిర్ణీతకాలముల నమూనాగ విభజించడం, అయిననూ ఇది వివిధ స్థాయిలకు క్రమముగా చక్రమువలె జరుగుచుండును. అది యథేచ్ఛగా ఖగోళ శాస్త్రసంబంధమైన భావనలకు పోల్చవచ్చును. ఉదాహరణకు, ఒక సంవత్సరము భూమికి విప్లవమువలెనుండును. జరిగిపోవుచున్న కాలము అంధకారముతో కూడిన ఒక చిన్న చక్రము కాని ప్రజలు ఉదయమున లేచి, దినమంతయు పనిచేసి, రాత్రి నిద్రించెదరన్న వాస్తవమును వారి అనుభవమును

జరుగుచున్న చక్రమువలె గమనించలేము. చక్రమువలె జరుగును, అవును, కాని స్వల్పము మరియు పరిమితమైన ప్రాముఖ్యతకలది.

కాలములో ఎక్కువ భాగము సూర్యుని చుట్టు తిరిగే భూమియొక్క పరిభ్రమణముతో పోల్చవచ్చును. ఆలోచించినట్లైన ఆ వలయము చాల పొడవైనదై, దానితోపాటు రోజుల మధ్య సమయములో వ్యత్యాసములేకాక వాతావరణములో మరియు ఋతువులలో చాల పెద్ద వ్యత్యాసములు సంభవించుచుండును. భూమి ఒక వలయము చుట్టేసరికి, మానవ జీవులందరు వివిధ రీతులలో భూమి వేడెక్కటం మరియు చల్లబడడం, రోజుల మధ్య సమయములో ఎక్కువ తక్కువ కావడం, పంటలు నాటడం, కోతలు కోయడం, వేటాడడం, బ్రతకనీయడం మొదలైనవన్నియు ఒక చక్రమువలె జరుగుచుండుటను అనుభవించెదరు. హిందూత్వములో కాలముయొక్క విభజనలు వీటికంటె చాల క్లిష్టమైనవిగాఉండి ఇంకా చాల దశలను కలిగియుండును, కాని ఈ దశల సంబంధముల విధానము ఒక్కలాగే ఉండును. " మానవ సంవత్సరములు" "దేవుని సంవత్సరముల"లోనికి పోవును. ఇవి తరువాత వివిధ కాల వ్యత్యాసములుగల వేర్వేరు యుగములలోనికి పోవును. దీనిలోనుండి ఒక్కొక్క కాల చక్రము మహాయుగలోనికి పోవును, దీనిలోనుండి ఒక వెయ్యి, కల్పలోనికి పోవును దీనిలోనుండి పద్నాలుగు మాన్వంత్రలోనికి పోవును, దీనిలో ప్రతిదియును బ్రహ్మయొక్క ఒక వంద సంవత్సర జీవితములో ఒక రాత్రి లేక పగలుకు సమానము. మానవ సంవత్సరములు చక్రమువలెనుండు సాధారణ విధానములున్నవి, యుగములు చక్రమువలె జరుగుచుండు ఇంకా గొప్ప విధానములున్నవి, దీనికంటె కల్పలు చక్రమువలె జరుగుచుండు ఇంకా గొప్ప విధానములున్నవి. ఇదే కాకుండ, ఈ చక్రము నిజంగా అక్షరాల జరుగదు. ఆకర్షణీయమైన ఆకారములవలన లేక సంసార అనే అవతారముయొక్క చక్రముల ద్వారా వ్యక్తిగత అభివృద్ధియొక్క మాయవలన మార్పు ఉన్నది. అయినను, ఈ మార్పు పరిమితమైనది మరియు మొత్తానికి చక్రములన్నియు (ప్రత్యేకముగా పెద్ద సంఖ్యలలో) చాలవరకు ఒకటిగానేయుండును.

ఈ విషయములో హిందూత్వములోని భావన(ఆలోచన) క్లిష్టముగా ఉండును,

మరి ముఖ్యముగా మీరు పాశ్చాత్య దృష్ట్యా ఆల్ఫ(ఆరంభము) నుండి ఒమెగ(అంతము) చూచినట్లైతే. కొంత అభివృద్ధి ఉంది, అతని ముందున్న వారికంటె ఎక్కువగా సాధించే అవకాశము ఒక వ్యక్తికి ఉన్నది, కాని ఆ అభివృద్ధి చక్రములలోని చక్రముల క్లిష్టమైన వ్యవస్థయొక్క హద్దులోనున్నది.

- రెన్ షెంగ్లి